పరామర్శ..

పరామర్శిస్తున్న
ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్

కోహెడ, అక్టోబర్ 6 : మండలంలోని సముద్రాల సింగిల్ విండో మాజీ చైర్మన్ కొల్ల రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్నాడు. శుక్రవారం ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పరామర్శించారు. ఎంపీపీ కొక్కుల కీర్తి, ఎన్నికల ఇన్‌చార్జి నాగరాజు వంశీధర్ రావు, నాయకులు ఆవుల మహేందర్, పొన్నాల లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

తొగుటలో..

తొగుట, అక్టోబర్ 6 : వెంకట్‌రావుపేటకు చెందిన కమ్మరి రాములు మృతి బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. రాములు పార్థివ దేహానికి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్, ఎంపీటీసీలు పాత్కుల లీలాదేవి వెంకటేశం, కంకణాల నర్సింహులు, నాయకులు సుతారి రాములు, బండారు స్వామిగౌడ్, పాత్కుల బాలేశ్, సింగోజి కృష్ణ, కాళిదాస్ కృష్ణ తదితరులు ఉన్నారు.

అఖండ భజనలో పద్మావతి మహిళా మండలి సభ్యులు

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 6 : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుమల సన్నధిలో శుక్రవారం నిర్వహించిన అఖండ భజనలో హుస్నాబాద్‌కు చెందిన పద్మావతి భజనమండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖండనామస్మరణ మందిరంలో కీర్తనలు, భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ వాల సుప్రజ, దొడ్డి లక్ష్మి, మాశెట్టి రాణి, కొత్తపల్లి సరిత, కాపర్తి జయ, వెల్దిశ్యామల, పూదరి లక్ష్మి, చంద్రకళ, జ్యోతి, లక్ష్మి, నాగరాణి, విజయ తదితరులు ఉన్నారు.

బయ్యారంలో క్రీడా సామగ్రి పంపిణీ

యువతకు క్రీడా సామగ్రిని అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

గజ్వేల్, అక్టోబర్ 6 : మండల పరిధిలోని బయ్యారంలో సీఎం కేసీఆర్ క్రీడా సామాగ్రిని శుక్రవారం సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి యువతకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత వాతావరణం క్రీడలకు అనువుగా ఉంటుందని, ప్రతి యువకుడు నచ్చిన క్రీడలో రాణించే విధంగా ఆసక్తిని పెంపొందించుకొవాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యతను ఇస్తున్నదని అందులో గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మంచి భవిష్యత్ ఉందన్నారు.

ధూళిమిట్టలో..

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్6 : రాష్ట్రంలో క్రీడారంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నట్లు ధూళిమిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ధూళిమిట్ట పంచాయతీ ఆవరణలో యువకులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలోఉపసర్పంచ్ పోతరాజుల లింగం, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జ్వరాలపై ముందుస్తు చర్యలు

హుస్నాబాద్‌టౌన్, అక్టోబర్ 6 : డెంగ్యూ, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా మున్సిపల్ అధికారులు పలు వార్డుల్లో పరిశుభ్రతపై దృష్టిసారించారు. పట్టణంలోని పలు వార్డుల్లోని మురుగు కాల్వలు, నీరునిలిచే ప్రాంతాల్లో దోమల నివారణ మందును స్ప్రే చేయిస్తున్నారు. శుక్రవారం పట్టణంలోని 6,8వ వార్డుల్లో కమిషనర్ రాజశేఖర్ పర్యటించి దోమల నివారణ మందును స్ప్రే చేయించి, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. మీర్జాపూర్ వైద్యాధికారి నిఖిత్, కౌన్సిలర్ వేణు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎల్లం, సిబ్బంది ఉన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 6 : ఆర్టీసీ సేవలను ప్రయణికులు సద్వినియోగం చేసుకోవాని సర్పంచ్ ఆరేపల్లి మహాదేవ్‌గౌడ్, సిద్దిపేట డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపాక మండలంలోని దుద్దెడలో కొన్నేండ్లుగా నిరుపయోగంగా ఉంటున్న బస్టాండ్ ప్రాంగణాన్ని పునః ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గురజాడ బాలాజీ, పిల్లి నాగరాజు, ఉపసర్పంచ్ గుండెల్లి ఆంజనేయులు, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చిలిముల రామ్మోహన్, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, దోమల ఎల్లం, గోనె శ్రీనివాస్, మిద్దె శంబయ్య, మీసం నర్సింహులు, మెరుగు నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ధూళిమిట్టలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ దీపికావేణుగోపాల్‌రెడ్డి

కొమురవెల్లి : మర్రిముచ్చాలలో మహిళ లకు చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కీర్తనాకిషన్

ఆడపడుచులకు బతుకమ్మ కానుక

చేర్యాల, అక్టోబర్ 6 : బతుకమ్మ చీరలను ఆడబిడ్డలకు అందిస్తూ వారిని గౌరవిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపా రాణిశ్రీధర్‌రెడ్డి, రాంపూర్ సర్పంచ్ తివారి దినేశ్ అన్నారు. చేర్యాల మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కౌన్సిలర్లు ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీశ్ గౌడ్, రాంపూర్ కార్యదర్శి రాజమణి తదితరులు ఉన్నారు.

చేర్యాలలో చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి, కౌన్సిలర్లు

ఆడబిడ్డలకు అండగా సీఎం కేసీఆర్

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 6 : తెలంగాణలోని ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నట్లు ధూళిమిట్ట సర్పంచ్ దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి అన్నారు. ధూళిమిట్ట గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. ఉపసర్పంచ్ పోతరాజుల లింగం, పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి, అక్టోబర్ 6 : ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అందిస్తున్న బతుకమ్మ చీరలను మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

అక్కన్నపేటలో..

అక్కన్నపేట, అక్టోబర్ 6: బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం ఆడపడుచులందరికీ చీరెలను కానుకగా అందజేస్తున్నదని ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్ అన్నారు. మండలంలోని రామవరం, నందారం, పోతారం(జే) గ్రామాల్లో బతుకమ్మ చీరలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆమె అందజేశారు. మండలంలోని అక్కన్నపేట, గొల్లకుంట, కుందన్‌వానిపల్లి తదిత ర గ్రామాల్లోనూ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మాలోతు బీలూనాయక్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వనపర్తి స్వప్న, ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, లింగాల ఎల్లయ్య, కరివేద ప్రమీల, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరివేద నరేందర్‌రెడ్డి, ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదింటి మహిళలకు పెద్దన్న సీఎం కేసీఆర్

కొమురవెల్లి, అక్టోబర్ 6 : పేదింటి మహిళలకు పెద్దన్న సీఎం కేసీఆర్ అని ఎంపీపీ కీర్తనాకిషన్ అన్నారు. మండలంలోని మర్రిముచ్చాలలో బతుకమ్మ చీరలను ఎంపీపీ కీర్తనాకిషన్, సర్పంచ్ బొడిగం పద్మాకృష్ణారెడ్డితో కలిసి అందజేశారు. రసూలాబాద్‌లో సర్పంచ్ పచ్చిమండ్ల స్వామిగౌడ్ మహిళలకు చీరలను అందజేశారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్ రూరల్, అక్టోబర్ 6: మండలంలోని పొట్లపల్లి, రాములపల్లి, పందిల్ల, జిల్లెలగడ్డ తదితర గ్రామాల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచం గుర్తించేలా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, అక్టోబర్ 6 : కేసీఆర్ సర్కారులోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆకారం ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మీనారాగౌడ్ అన్నారు. దుబ్బాక మండలం ఆకారం లో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ మహేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

అక్కన్నపేట: నందారంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ

హుస్నాబాద్‌రూరల్ : పాట్లపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

దుబ్బాకలో గులాబీ జెండా ఎగురవేయాలి

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, అక్టోబర్ 6 : దుబ్బాక గడ్డ మీద గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి పిలుపునిచ్చారు. మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తుక్కాపూర్‌లో బీఆర్ఎస్ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయ న మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమంలో 9 ఏండ్లలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇది తెలంగాణ సాధించిన విజయమని, తెలంగాణ రాకుంటే కాళేశ్వరం చూసే వారమా అని ఆయన ప్రశ్నించారు. 60 ఏండ్ల సమైక్యాంధ్ర పాలనలో చిన్న కాల్వ, చెరువు అయినా తవ్వారా.. సబ్బండ వర్గాల సంక్షేమమే పరమావధిగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు చెరు కు లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ స్వామి, నాయకులు వంగ కనకయ్య, బోయిని బాలరాజు, స్వామి, కరుణాకర్, మహేందర్, కనకయ్య, దయాకర్, బి.స్వామి, రవి, మధార్, మోదీన్, స్వామి, శ్రీనివాస్, బాబు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న
బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

చేర్యాల పట్టణ గౌడయువజన సంఘం ఎన్నిక

చేర్యాల, అక్టోబర్ 6 : పట్టణ గౌడ యువజన సంఘాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా గుడాల శ్రీనివాస్, అధ్యక్షుడిగా ఆకుల నరేశ్, ఉపాధ్యక్షుడిగా నెరెళ్ల నరేశ్, ప్రధాన కార్యదర్శిగా బుడిగే శ్రీనివాస్, కార్యదర్శిగా ఇల్లిటం పెంటయ్య, కోశాధికారిగా బొంగోని అవినాశ్‌గౌడ్, సలహాదారులగా కొరుకొప్పుల సిద్ధార్, నరిగే దుర్గాప్రసాద్, బురగోని నరేశ్, బొంగొని రమేశ్, బబ్బూరి దినేశ్, ఆకుల భాను ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల పాటు కమిటీ కాలపరిమితి ఉంటుందని ఎన్నికల నిర్వాహకులు తెలిపారు.